ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H. 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone 4343

చందా రేట్లు

	సాధారణ చార్జీ రు. న.పై.	రాష్ట్రేతర రు. న.పై
ఒక మాసానికి	3.75	4.25
మూడు మాసాలకు	11.25	12.75
ఆరు మాసాలకు	22.50	25.50
సంవత్సరానికి	45.00	50.00

పత్రికా సంపాదకుడు, ప్రచురణకర్త
ఆంధ్రజ్యోతి, లో. ఆ. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 6 :: సంచిక 321 | విజయవాడ, మే 23, 1968 గురువారం | 6 పేజీలు 12 పైసలు

వజ్రం వజ్రేణ భిద్యతే

బ్యాంకాక్, మే 22—

దొంగను దొంగే పట్టాలన్నట్లు, దోమలను దోమలచేతనే చంపించడంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు జరిపిన ఒక ప్రయోగం ఫలప్రదమైనది. పిల్లలు పట్టువి దోమలను పెద్ద సంఖ్యలో ఉత్పత్తిచేస్తే, అవి పిల్లలవుపుకే దోమలను చంపివేసి, చివరికి తామే చనిపోతాయని ఒక జర్మన్ గ్రామంలో జరిగిన పరిశోధనలో తేలింది.

ఆగ్నేయాసియా ప్రగతికి ఇండో-ఆస్ట్రేలియన్ సమష్టి కృషి

కాన్‌బెర్రాలో తన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సూచన

కాన్‌బెర్రా, మే 22—

ఇండియా తన పొరుగునవున్న రెండు దేశాల (పాకిస్తాన్, చైనా)తో సత్సంబంధాలు లేనందున విలువైన వనరులను రక్షణకు మళ్ళించవలసి వచ్చిందని ప్రధాని ఇందిరా గాంధి కాన్‌బెర్రాలో ప్రకటించారు.

ఆగ్నేయాసియాలో ప్రగతి సాధనకు ఇండో-ఆస్ట్రేలియన్ సమష్టికృషి అవసరమని తాను భావిస్తున్నానని కూడా భారత ప్రధాని వివరించారు.

ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ గార్టన్ శ్రీమతి ఇందిరా గాంధికి స్వాగతం చెబుతూ, ఒక దేశం అర్థికాభివృద్ధిని సాధించే మార్గాలు అనేకం కలవని, ఇందుకు రాజకీయ స్వాతంత్ర్యాన్ని వదులుకొనవలసిన అవసరం లేదని అన్నారు.

ఒక గౌరవార్థం ప్లాన్లమెంట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విందులో ఆస్ట్రేలియా ప్రధాని జాన్‌గార్టన్ స్వాతంత్ర్యసంగ్రామానికి సహకారం చేయటం శ్రీమతి గాంధి, ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నా భారతీయులు శాంతి సాధనకే అంటిపెట్టుకుని వున్నారని అన్నారు.

అయితే, భారతీయులకు ఆమోదయోగ్యం, గౌరవప్రదమూ అయిన శాంతి ఒప్పందాన్ని ఇండియా ఎప్పుడూ గౌరవిస్తుందని ఆమె అన్నారు.

"భారతదేశం అర్థిక స్వయంపర్యాప్తిని సాధించే దేశవ్యాప్తమైన కార్యక్రమంలో నిమగ్నమైవున్నది. స్వాతంత్ర్యం వచ్చి పన్నెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇండియా ఇంతవరకు పెట్టిన పెట్టుబడులలో కేవలం 20 శాతమే విదేశ సహాయం అని ఆమె అన్నారు.

ఎదేశంకూడా కొందరు ధనికులు కొందరు పేదలతో మనగలిగేదని శ్రీమతి గాంధి చెప్పారు. అభివృద్ధి సాధించిన దేశాలుకూడా ఈ సమస్యాన్ని గ్రహిస్తున్నవని ఆమె అన్నారు.

ఈ ప్రాంతంలోని పొరుగు దేశాల సమస్యలను పరిష్కరించడంలో ఈ రెండు దేశాలు సహకరించుకోవడం అవసరమని ఆమె చెప్పారు.

ఇతర దేశాల శ్రేయస్సుకు, ఈ ప్రాంతం సంక్షేమానికి ఈ సమష్టి కృషి అవసరమని ఆమె వివరించారు.

అర్థిక సాంకేతిక సమస్యలలో సహకారాన్ని ఇంకా రంగాలకు కూడా విస్తరించుచున్నవని ఆమె చెప్పారు.

ఇటువంటి కార్యక్రమాలలో ఇండో-ఆస్ట్రేలియన్ సహకారాన్ని తాను హర్షిస్తానని కూడా ఆమె అన్నారు.

ఈ సమస్య అంతర్గతంగిలంగా ఎంత ముఖ్యమైనదో అంతర్జాతీయంగా అంతే ప్రధానమయినదని ఆమె వివరించారు.

అభివృద్ధి చెందిన దేశాల ముందున్న సమస్య వాటి వర్ధమాన దేశాలకు తోడ్పడగలరా లేదా అన్నది కాదని, వారు అలా తోడ్పడకుండా వుండగలరా అనే సమస్య అని ఆమె వివరించారు.

"అంతర్జాతీయ సుస్థిరత్వం శాంతి నెలకొని వున్న పరిస్థితులలో వాణిజ్య వికాసం సాధ్యమౌతుంది, ఇండియా అన్ని దేశాలతోను, ముఖ్యంగా పొరుగుదేశాలతో శాంతి స్నేహాలను వాంఛిస్తున్నది.

"మా పొరుగునవున్న రెండు దేశాలతో సత్సంబంధాలు లేకపోవడం బాధాకరమైన విషయం ఈ బాహ్య సంఘర్షణం అపారమైన వనరులను రక్షణకు మళ్ళించవలసి వచ్చింది.

అయితే, మేము ఎప్పుడూ శాంతి సాధనకే అట్టిపెట్టినాం. పొరుగువారితో వామ రక్షణాన్నే మేము ఎల్లప్పుడూ కాంక్షిస్తాము" అని శ్రీమతి గాంధి తెలియజేశారు.

"ఆస్ట్రేలియా రెండు దృక్కోణాల నుంచి ప్రపంచాన్ని గమనిస్తున్నది. ఒక వైపున హాలీయూలో సముద్రాన్ని వర్ధమాన దేశాలను గమనిస్తూ, మరొకవైపున పసిఫిక్ ప్రాంతాన్ని, నూతన ప్రపంచంలోని అభివృద్ధి దేశాలను గమనిస్తున్నది.

"ఆస్ట్రేలియా ఈ రెండు ప్రపంచాలలో ఒకదానివైపు మొగ్గుచూపవలసిన పనిలేదు. ఈ రెండింటి మధ్య ఆస్ట్రేలియా వారధిగా వ్యవహరించగలదు" అని శ్రీమతి గాంధి వివరించారు.

(మిగతా 8 వ పేజీలో)

భారత రక్షణ వ్యయం పెరగడానికి చైనా, పాకిస్తాన్‌ల వైఖరులే కారణమని వివరణ

గోరఖ్‌పూరులో ప్యాసింజర్‌తో గుడ్సుబండి ఢీ

గోరఖ్‌పూర్, మే 22— విన్న రాత్రి గోరఖ్‌పూర్ కంటోన్మెంట్ స్టేషనులో నిలిచివున్న ఒక ప్యాసింజరు రైలును గుడ్సు బండి ఢీకొనగా స్వల్ప ప్రమాదం సంభవించింది.

ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం కలగలేదు. అయితే గుడ్సు వ్యాగనులకు మాత్రం తప్పిపోయాయి.

రైళ్ళ రాకపోకలకు ఎటువంటి గండం పాటు కలగలేదు.

గోరఖ్‌పూర్-వారణాసి ప్యాసింజర్ రైలు ఇంజనుకు స్వల్ప నష్టం కలిగింది.

మహారాష్ట్ర కొత్త మంత్రి ప్రమాణ స్వీకారం

బొంబాయి, మే 22— ఎస్. కె. తత్సుదే నెట్ అధ్యక్షుడు శేషనట్ పోలాగల మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

అయితే మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్ ప్రమాణస్వీకారం చేయించారు.

శ్రీ తత్సుదే అటవీశాఖ మంత్రిగా వియ మితులైనారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 22— విజయవాడలో నేడు ఉష్ణోగ్రత 114.5 ఫారన్‌హీట్ డిగ్రీలు.

హైదరాబాద్‌లో 105.8ఫారన్‌హీట్ డిగ్రీలు

ఆంధ్రప్రదేశ్ నుంచి వివిధ దేశాలకు మిర్చి

20 వేల టన్నులు ఈ ఏడాది ఎగుమతి చేయనున్నట్టు ప్రణాళికామంత్రి ప్రకటన

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి హైదరాబాద్, మే 22—

ఆగ్నేయ ఆసియా, పశ్చిమ ఆసియా, యునైటెడ్ కింగ్‌డం, ఫ్రాన్స్, అమెరికా, జపాన్ దేశాలకు ఈ సంవత్సరంలో ఇరవై వేల టన్నులకు పైగా ఆంధ్ర మిర్చి, ప్రముఖంగా గుంటూరుజిల్లానుంచి ఎగుమతి జరుగగలదని రాష్ట్ర ప్రణాళికలు, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి తెలియజేశారు.

అమెరికాకు మిర్చిని ఎగుమతి చేయడానికి గల అవకాశాల గురించి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు మంచి ఫలాలు విడ్చాయని, ఓడేశాలతో లాభసాటి వినిమయ పాటించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన విలేకరులతో అన్నారు.

త్వరలో ఆగ్నేయ ఆసియాకు ఒక వ్యాపార వినిమయ బృందాన్ని, పశ్చిమ ఆసియాకు మరొక బృందాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపగలదని ఆయన తెలియజేశారు.

సర్వదేశాలకు కొంత అడ్డు వ్యాపారస్తులే కలిగించిన కావలసిన పూర్తి సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందీయగలదని, ఈ బృందాలకు నాయకత్వమైన ఒక మంత్రిగాని లేక ప్రభుత్వ అధికారిగాని నాయకత్వం వహించగలరని శ్రీ నారాయణరెడ్డి పేర్కొన్నారు.

ఈ సంవత్సరం 50 వేల టన్నుల మిర్చి పండించాలని అందులో సగమైనా ఎగుమతి చేయవచ్చునని ఆయన తెలియజేశారు.

చైనా, ఇపాకిస్తాన్‌నుంచి పోటీ మిర్చిని ఈ సంవత్సరం కొనుగోలు చేస్తున్నందువలన ఆంధ్రప్రదేశ్ చేసే ఎగుమతులు కొంతవరకు నష్టపోయినాయని ఈ సందర్భంలో గుర్తించవచ్చు.

కొరమలేని పన్నుమినహాయింపులను కొనుగోలు చేసేందుకు అమెరికన్ వ్యాపారులు సమ్మతించారు.

లోకంతీరు

"దొడ్లో వున్న రోలు తీసుకొచ్చి ఇంట్లో ఈ ఇరుకులో పెట్టావేమిటి?"

"రేపటి నుంచి రోహిణీ కార్తె కదండీ! రోలు పగిలిపోతుందేమోనని..."

కొఖాజార్‌లో బోర్డు తెగవారి అరెస్టు

144 సెక్షన్ దిక్కరణ

గౌహతి, మే 22 — గొయల్పార్ జిల్లా కొఖాజార్‌లో కొన్ని వందల మంది బోర్డు తెగవారు 144 సెక్షన్‌ను దిక్కరించినందుకు పోలీసులు అరెస్టుచేసినట్టు తెలియవచ్చింది.

వివరాలు తెలియరావలసి వున్నవి.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందం

ఇండియా సంతకం చేయబోదని కాన్‌బెర్రాలో ప్రధాని ఇందిరాగాంధి స్పష్టీకరణ

కాన్‌బెర్రా, మే 22—

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందంపై ఇండియా సంతకం చేయబోదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ సూచన ప్రాయంగా తెలియజేశారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందం అణ్వస్త్ర పరియోగాన్ని విస్తృత పరచేటిగా వుందని కూడా ప్రధాని విమర్శించారు.

ఏడు సంవత్సరాలలో ఆస్ట్రేలియా పేనెట్, పార్లమెంటు సభ్యుల సంయుక్త సమావేశంలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రసంగిస్తూ చైనా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందంపై సంతకం చేయడంలేదని, ఇండియా కూడా సంతకం చేయకపోవడానికి ఇది ఒక కారణమని అన్నారు.

"కొన్ని విభేదాలున్నప్పటికీ అమెరికా, రష్యాలు ఈ ఒప్పందం గురించి ఏదో ఒక రూపంలో అంగీకారానికి రావడం సంతోషదాయకం" అని ప్రధాని అన్నారు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందంపై సంతకాలు చేసే దేశాలకు ఇండియా అడ్డంగా నుండబోదని ఆమె అన్నారు. అయితే ఈ ఒప్పందం అణ్వస్త్ర రాజ్యాలు అన్నింటికీ వర్తించవని ఇండియా పూర్తిగా గుర్తించిందని ఆమె వివరించారు.

"అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందంపై మా పొరుగుదేశం సంతకం చేయలేదు. సమితిలో సభ్యదేశంగా దానికి ఎటువంటి క్రమశిక్షణ వర్తించే అవకాశంలేదు.

"అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందం అణ్వస్త్రాల ఉత్పత్తిని పరిమితం లేదా నిరోధించేదిగా కూడా లేదు.

"అంతేకాదు ఆ ఒప్పందం నిరాయుధీకరణకు దారితీసిన పరిష్కార మార్గం సూచించేదిగా కూడా లేదు.

"అందుచేత ఆ ఒప్పందం మా భద్రతకు దోహదం చేయబోదని మేము భావించాము" అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వివరించారు.

అణ్వస్త్ర రాజ్యాలకు, అణ్వస్త్ర రహిత దేశాలకు మధ్య ఈ ఒప్పందం మరొక సర్దుబాటు వ్యత్యాసాన్ని చూపిస్తున్నదని ప్రపంచాన్ని రెండుగా విభజిస్తున్నదని ఆమె వివరించారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించవలసిన శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

అభిశంసన నుంచి డిగోల్ ప్రభుత్వం బయటపడగల అవకాశాలు

నేషనల్ అసెంబ్లీలో తీర్మానంపై చర్చ సరళి

కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తే తీర్మానాన్ని బలపరచబోమని సెంట్రలిస్టు నాయకుని హామీ

దేశంలో మరికొన్ని రంగాలకు వ్యాపించిన సమ్మెల పరిస్థితి

పారిస్, మే 22—

ఫ్రాన్సులో దేశవ్యాప్తంగా తలెత్తిన సమ్మెల సంక్షోభంపై ప్రతిపక్షం తెచ్చిన అభిశంసన తీర్మానం బారి నుంచి జనరల్ డిగోల్ ప్రభుత్వం తప్పించుకొనగల అవకాశాలు నిన్న రాత్రి విశేషంగా కానవచ్చాయి.

ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో వామ పక్షీయులు, కమ్యూనిస్టులు ప్రతిపాదించిన తీర్మానంపై రెండు గడియలపాటు చర్చ జరిగిన తర్వాత ఇద్దరు ప్రముఖ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ తీర్మానాన్ని ప్రభుత్వం వోటింగుకు తీసుకొనగలదని తాము భావిస్తున్నట్టు తెలియజేశారు.

కమ్యూనిస్టులు అధినేత వాల్టర్ రోషెట్ పోషలిస్టు నాయకుడు ఫ్రాంకోయిస్ మిటరాండ్ ప్రసంగించారు. నిన్న రాత్రి తీర్మానంపై వోటింగ్ జరిగినప్పుడు ప్రభుత్వాన్ని వోడించడానికి కావలసిన 241 వోట్లు లభించగలవని తాము భావించడం లేదన్నారు.

ఫ్యూచ్యాలను పరామర్శించేందుకు ప్రధాని పాంపిడూ ఆర్థిక మంత్రులతో సమావేశం కావడం ప్రభుత్వం గడువు పొందే అవకాశాలున్నవని తెలియజేశారు.

ప్రధాని పాంపిడూ తన ప్రసంగంలో మిత్రపక్షం దేశాన్ని అణచివేస్తున్న సమ్మెల పరిస్థితిగురించి ఎట్టి ప్రస్తావన చేయలేదు.

ఫ్యూ-ద్యాలియాకు పద్నాలుగు సమ్మెలు కొనసాగుతూ, లోపల సమ్మెలతో సంక్షోభం తీవ్రమవుతూ రాగలదని ప్రధాని పాంపిడూ హామీ ఇచ్చారు.

మధ్యమవర్గం నాయకులు అ కెన్ సమావేశ ప్రసంగంలో తర్వ మలుపు తిరిగినదని తాము విశ్వసిస్తున్నట్టు శ్రీ లోపెజ్ తెలిపారు.

కొన్ని పరిష్కారాలను కల్పించిన పక్షంలో 42 మంది సభ్యులతో కూడిన తమ వర్గం ప్రభుత్వాన్ని సమర్థించగలదని పెంటరిస్టు నాయకులు హామీ ఇచ్చినట్టు అయన తెలియజేశారు.

తీర్మానంపై చర్చ తిరిగి ప్రారంభమైనప్పుడు శ్రీ లోపెజ్ ప్రసంగిస్తూ గాలిస్టు ప్రభుత్వాన్ని అంతమొందించాలని పిలుపు చేశారు. కాని, అయన ఉపయోగించిన పదజాలం పెట్టుబడిదారీ అంతరించాలంటే అన్నంత తీవ్రంగా వున్నది.

గాలిస్టు వర్గంలో ప్రముఖ అతివాది ఎం. ఎం. పోనియాటోవ్స్కీ తన స్థానానికి రాజీనామా చేసినట్టు నిన్న రాత్రి ప్రకటించారు.

అయన కింద పని చేసే వారిలో ఒక ప్రకటన చేస్తూ అభిశంసన తీర్మానంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా వోటు చేయగలనని హామీ ఇచ్చాయి. కాని, తన పదవికి రాజీనామా చేయబోనని పోనియాటోవ్స్కీ ప్రకటించారు.

అయన రాజీనామావల్ల అసెంబ్లీలో ప్రభుత్వపక్షం బలం దెబ్బతినబోదని వీక్షిస్తున్నారు.

ప్రభుత్వ వ్యతిరేకోద్యమంలో చేరిన బ్యాంకి ఉద్యోగులు

డిగోల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ప్రతిష్టమంలో నిన్న బ్యాంకి ఉద్యోగులు, హోటల్ సంస్థల సిబ్బంది కూడా చేరారు.

మొత్తం దేశాన్ని స్తంభింపచేసిన సమ్మెలలో చేరిన కార్మికుల సంఖ్య నిన్న రాత్రికి 80 లక్షలకు మించిపోగలదని అంచనా వస్తున్నారు.

ప్రాథమిక ఎత్తివేత నుంచి కీలకమైన రవాణా వరకు, కమ్యూనికేషన్స్ పర్యటకుల నుంచి పత్రికల ప్రకటన కాలం వరకు దాదాపు అన్ని రంగాలకు సమ్మెలు వ్యాపించడంతో దేశంలో పోరాటతీవ్రం పూర్తిగా చిన్నాభిన్నమైంది.

ప్రదేశసరాలలో జరిగిన కొంత దాడులకు కృతజ్ఞతలు ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేదని తెలిపింది. ప్రాన్స్ బ్యాంక్ ఉద్యోగుల సమ్మెల మద్దతుతో చేపడంతో ప్రజలు తమ చేతులలో వాడకానికి డబ్బు లేక ప్రతి ఎదుర్కొనవలసి వచ్చింది.

పశ్చిమదేశాల అట్లాంటిక్ యుద్ధం జరిగినందుకు రాజీనామా, అధ్యక్ష పదవికి రాజీనామా చేసి ప్రభుత్వం సమర్థించిన ఎన్నికలు

(మిగతా 8 వ పేజీలో)

శాసన మండలి ఎన్నికలు

హైదరాబాద్, మే 22—శ్రీ కాకర్ల సంవత్సర విద్యాశాఖవర్గం నుంచి శాసన మండలిలో రెండు స్థానాలకు నిర్వహించే ఎన్నికకు దాఖలైన నామినేషన్లు గురించి శుక్రవారం సమాచారం అందింది.

నామినేషన్లు వేసిన అభ్యర్థులు వీరు శ్రీ డి. హార్యనారాయణ, శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి, శ్రీ టి. సంజీవన్న నాయుడు, శ్రీ కృష్ణమూర్తి నాయుడు, శ్రీ వాసిరెడ్డి శ్రీ టి. రామమూర్తి, శ్రీ బి. నారాయణస్వామి.

పారిస్ శాంతి చర్చలు

పారిస్, మే 22—

అమెరికా, ఉత్తర వియత్నాంల మధ్య నేడు తిరిగి శాంతి చర్చలు ప్రారంభమైనాయి

దాదాపు విస్తృత సమావేశానికి ఉభయపక్షాల ప్రతినిధులు హాజరైనారు.

ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం నాయకుడు ముందుగావచ్చారు. కొద్ది నిమిషాల తరువాత అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు సమావేశ స్థలానికి చేరారు.

ఉభయులు రహస్యంగా సమావేశం జరిగే గదిలో ప్రవేశించారు.

తరువాత ఆ గదిలోనే అలాంటి కొందరు ఇతర కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యదర్శులు మాట్లాడారు. తర్వాత కార్యదర్శి [illegible] తీసుకోవలసిన తీర్మానాలు [illegible]

జెరూసలెం ప్రతిపత్తిని మార్చే చర్యల రద్దు

ఇజ్రాయెల్‌కు భద్రతా సంఘం విజ్ఞప్తి

తీర్మానానికి అమెరికా, కెనడాల తీవ్ర నిరసన

న్యూయార్క్, మే 22—

ఐక్యరాజ్యసమితి భద్రతా సంఘం నిన్నరాత్రి అమెరికా, కెనడాల తీవ్ర ఆక్షేపణలను తోసిపుచ్చి, జెరూసలెం అంతర్జాతీయ ప్రతిపత్తిని మార్చడానికి తీసికొన్న చర్యలను ఉపసంహరించుకొనాలని ఇజ్రాయెల్‌ను కోరింది.

శ్రీలంక, పాకిస్తాన్, రష్యాల సమేతంగా 13 దేశాలు తీర్మానాన్ని బలపరచాయి.

అమెరికా ప్రతినిధి శ్రీ గోల్డ్‌బర్గ్, కెనడా ప్రతినిధి శ్రీ ఆర్థర్ ఇగ్నాటిఫ్ వోటింగులో పాల్గొనలేదు. వోటింగు సమయం వారు వ్యతిరేక భద్రతా సంఘంలో ప్రసంగిస్తూ, మధ్య ఆసియా సంక్షోభానికి తగ్గిన కృషికి ఈ తీర్మానంవల్ల విఘాతం కలగగలదని కూడా వారు హెచ్చరించారు.

సుప్రీంకోర్టులో శ్రీ చెన్నారెడ్డి అప్పీలు

రాష్ట్ర హైకోర్టు తీర్పుపై

న్యూఢిల్లీ, మే 22—మాజీ కేంద్ర ఉక్కు, గనుల శాఖల మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి, అసెంబ్లీకి తన ఎన్నిక చెల్లదని ఆంధ్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయవలసిందని కోరుతూ సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలు చేశారు.

రాష్ట్ర శాసనసభకు అయన ఎన్నిక చెల్లదని ఆంధ్ర హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రకారం శ్రీ చెన్నారెడ్డి మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు.

హైకోర్టు ఇచ్చిన ఆ తీర్పు లోని అంశాలు అమలు జరగకుండా స్టే ఇవ్వవలసిందని కూడా శ్రీ చెన్నారెడ్డి ఒక పిటిషన్ దాఖలు చేశారు.

హైతీ విద్రోహ కార్య కలాపాలు

అణచివేతకు సమితి తోడ్పాటుకు ప్రెసిడెంట్ విజ్ఞప్తి

న్యూయార్క్, మే 22— హైతీ ప్రెసిడెంట్ ప్రాంతాలను దురాక్రమించి తమ దేశంలోనికి విద్రోహులు అక్రమంగా చొచ్చుకొని రావడాన్ని వ్యతిరేకించడంలో తన్నిచ్చిన పరిపాలించిందగా ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఊ థాంటను కోరినట్టు అధికారయుతంగా తెలియవచ్చింది.

ప్రెసిడెంట్ నుంచి ప్రధాన కార్యదర్శికి ఒక కబురు ద్వారా వచ్చిన ఈ అభ్యర్థన హైతీ ప్రతినిధి మరియు పత్రికాధిపతులకు అందజేసినట్టు హైతీయన్ ప్రతినిధి మరియు పత్రికాధిపతి తెలియజేశారు.

ఉదకమండలం ఉదకాల నుంచి [illegible] యన్ [illegible] ప్రకటించారు.

1968 మే 23 గురువారం
శ్రీ కీలకనామ సంవత్సర
వైశాఖ బహుళ ద్వాదశి
ద్వాదశి: తె॥ 5.26 ; రేవతి రా॥ 10.21
వర్జ్యం: ఉ॥ 8.03 నుంచి 10.50 వరకు

1968 మే 24 శుక్రవారం
శ్రీ కీలకనామ సంవత్సర
వైశాఖ బహుళ త్రయోదశి
త్రయోదశి పూర్తి అశ్విని: రా॥ 1.26
వర్జ్యం రా॥ 8.56 నుంచి 10.44 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

పుస్తక పరిశ్రమ

మన పుస్తక ప్రచురణ పరిశ్రమ ఇప్పుడే అంతంతమాత్రంగా వుంది. ముద్రణ కాగితం ధరలు పెరగడంతో అది ఇకపై పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొబోతున్నది.

కాగితం ధరలపై కంట్రోలును ప్రభుత్వం ఈమధ్య తొలగించింది. దీనితో ధరలు మూటికి 25 వంతులు పెరిగాయని తెలుస్తున్నది. ఇది మన పుస్తక ప్రచురణ పరిశ్రమకు అపకారం చేస్తుందని వేరే చెప్పనక్కర్లేదు.

ఈ విషయమై భారతీయ పుస్తక ప్రచురణకర్తల, విక్రేతల సంఘాల సమాఖ్య మొన్న అందోళన వెలిబుచ్చింది. కాగితం ధరలు పెరిగినందున పుస్తకాల వెల కూడా మూటికి 50 వంతులు పెంచవలసి వస్తుందని, ఇది ప్రజలకు, వ్యాపారస్థులకు కూడా సమస్యలను సృష్టిస్తుందని ఆ సమాఖ్య ఒక ప్రకటనలో పేర్కొన్నది.

పాఠ్యపుస్తకాల ధరలేమి, ఇతర పుస్తకాల ధరలేమి ఇప్పుడే సామాన్యులకు అందుబాటులో లేవు. అవి నగానికి సగం పెరిగితే ఇక చెప్పేదేముంది?

అనేక ఇతర విషయాలలోవలెనే అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చియూస్తే ఇండియా పుస్తక ప్రచురణ విషయంలో చాలా వెనుకబడి వుంది. ఇండియాయే కాదు, ఆసియా ఖండమే వెనుకబడి వుంది. ప్రపంచ విజ్ఞాన సమితి (యునెస్కో) ఇటీవల ప్రచురించిన కొన్ని లెక్కలుబట్టి ప్రపంచం మొత్తంలో ప్రతి పది లక్షల మందికి 127 పుస్తకాల చొప్పున లభ్యమవుతున్నాయి. యూరపియన్ దేశాలను చూస్తే 418 పుస్తకాలు లభ్యమవుతున్నాయి. కాని, ఇరాన్ నుంచి ఫిలిప్పైన్స్ వరకుగల 18 ఆసియన్ దేశాలను తీసుకుంటే ప్రతి పది లక్షల మందికి 32 పుస్తకాలే లభ్యమవుతున్నాయట.

1964లో మొత్తం ప్రపంచంలో 408 వేల పుస్తకాలు ప్రచురణ కాగా, చైన చెప్పిన 18 దేశాలలో 29 790 మాత్రం ప్రచురణ అయ్యాయి. అంటే మాటికి ఏడు వంతుల చిల్లర మాత్రమే, వాటి జనసంఖ్య మాత్రం ప్రపంచ జనాభాలో మాటికి 28 వంతులు.

పుస్తకాల ప్రతుల విషయంలో కూడా ఆసియా ప్రాంతం వెనుకబడి వుంది. 1964లో మొత్తం ప్రపంచంలో 500 కోట్ల పుస్తక ప్రతులు ముద్రితం కాగా ఆసియా ప్రాంతంలో 13 లక్షల లోపు ప్రతులు మాత్రమే ముద్రితమైనాయట.

ఇక, ఇండియాను ప్రత్యేకంగా తీసుకుని పోల్చితే అది ఎంత వెనుకబడి వుందో తెలుస్తుంది 1964లో రష్యా 78, 204 పుస్తకాలు ప్రచురించింది. అమెరికా 28 451 పుస్తకాలు, జపాను 24,049 పుస్తకాలు ప్రచురించాయి. ఆఖరికి మనకంటె ఎంతో చిన్న దేశమైన ఫ్రాన్సులో కూడా 13,479 పుస్తకాలు వెలువడాయి పదహారు భాషలున్న ఇండియాలో 13,128 పుస్తకాలు మాత్రమే వెలువడ్డాయి.

ప్రచురించబడే పుస్తకాలలో కూడా ఇండియావంటి ఆసియన్ దేశాలలో సగం మాత్రమే పాఠ్యగ్రంథాలట, మిగిలినవి జనరల్ పుస్తకాలు. ఇక సైన్సువంటి వైజ్ఞానిక విషయాలపై పుస్తకాలు మొత్తంలో నూటికి పది వంతులే.

ఇండియావంటి దేశాలు పుస్తక ప్రచురణలో వెనుకబడి వుండడానికి యునెస్కో పెక్కు కారణాలు పేర్కొన్నది. అక్షరాస్యత తక్కువ కావడంకంటె ముద్రణ యంత్రాలు, ఇతర సామగ్రి కొరతను కాగితం కొరతను ముఖ్యం అది పేర్కొన్నది. ఆసియా దేశాలు పుస్తక ప్రచురణకు పనికివచ్చే కాగితాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకోవలసి వస్తున్నది ఇందుకు విదేశీ మారకపు ద్రవ్యం కొరత వంటివి అవరోధాలుగా వుంటున్నాయి. స్థానికంగా ఉత్పత్తిఅయ్యే కాగితమైనా అంతర్జాతీయ స్థాయికంటె విపరీతంగా ఎక్కువ ధరలకు లభ్యమవుతున్నది. ఈ కారణంవల్ల పుస్తకాల వెల ఎక్కువ పెంచవలసి వస్తున్నది.

పుస్తకాలు విద్యా, జ్ఞాన వ్యాప్తికి ప్రధాన సాధనాలు కాగా, విద్యా విజ్ఞానాలు ఆర్థిక, సాంఘిక పురోగతికి ప్రధాన సాధనాలు. కనుక జాతి పురోభివృద్ధి కృషిలో పుస్తక ప్రచురణ ముఖ్యపాత్ర వహిస్తున్నది. పుస్తక ప్రచురణ పరిశ్రమకు ప్రభుత్వాలు సాధ్యమైనంత సహాయాన్ని అందజేయడం అత్యవసరం. ఈ బాధ్యతను నెరవేర్చకపోగా ప్రచురణ పరిశ్రమకు, ప్రజలకు చౌకలో పుస్తకాలను అందజేయడానికి అవరోధం కాగల చర్యలను ప్రభుత్వం అమలుచేయడం సమంజసమా?

అందుచేత నే పుస్తక పరిశ్రమ సమాఖ్య వారు కాగితం ధరలపై తిరిగి కంట్రోలు విధించాలని కోరుతున్నారు. అది సాధ్యం కాకపోతే పాఠ్యపుస్తకాలను, ఇతరమైన చౌక పుస్తకాలను ప్రచురించేవారికి ఎక్సయిజు సుంకంలో రిబేట్ ఇవ్వాలని కోరుతున్నారు. ఈ రెండింటిలో ఏదో ఒకటి చేయడం, పుస్తక పరిశ్రమకు దోహదం చేయడం ప్రభుత్వ కర్తవ్యం.

ఇండియా, ఆస్ట్రేలియా

భారత ప్రధాని ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారు. ఆమె దూరప్రాచ్యం ప్రయాణం పెట్టుకోవడం ముఖ్యంగా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పర్యటించడానికే. అందుకే అక్కడ ఆమె వారం రోజులపైగా వుండబోతున్నారు.

ఆస్ట్రేలియా శ్వేతజాతి దేశం. ఇతర జాతులవారు అక్కడికి వలస రాకుండా నిరోధిస్తూ కఠిన శాసనాలు అక్కడ అమలులో వున్నాయి ఈ విధానాన్ని కొనసాగించనున్నటు మొన్న ఒక ఆస్ట్రేలియన్ మంత్రి స్పష్టం చేశారు. అమెరికాలో వలే జాతి విభేదాల ప్రమాదం లేకుండా చేసుకోవడానికి ఆస్ట్రేలియా ఈ విధానాన్ని కొనసాగిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఆస్ట్రేలియాను పూర్తిగా శ్వేతజాతి దేశంగా వుంచడం, వుంచకపోవడం దాని ప్రభుత్వపు ఆంతరంగిక విషయం కనుక, దాని పట్ల ఎవరి ఆక్షేపణ అనుచితం.

అది శ్వేత దేశమైనా, భూగోళ కాష్ఠపత్తలు దాని నొక ప్రత్యేక ఖండంగా పరిగణిస్తున్నా, ప్రధాని ఇందిరా గాంధీ పేర్కొన్నట్టు, ఆస్ట్రేలియాను ఆసియాకు చెందిన దేశంగానే పరిగణించవచ్చు. అది పశ్చిమ దేశాలకంటె ఆసియా దేశాలకే సన్నిహితమైనది, రక్షణ, వాణిజ్యం మొదలైన వాటిలో దానికి, వాటికి సమానమైన సమస్యలున్నాయి.

ప్రధాని ప్రస్తుత పర్యటనలో ఈ సమస్యలన్నీ చర్చకు రానున్నాయి. బ్రిటన్ అగ్నేయాసియా నుంచి ఉపసంహరించుకున్న తర్వాత ఈ ప్రాంతపు రక్షణకు ఇక్కడి దేశాలు ఎట్టి ఏర్పాట్లు చేసుకోవాలి, ఈ ప్రాంతపు అభివృద్ధికి పరస్పర సహకారం ఏ విధంగా జరగాలి మొదలైన సమస్యలను ఆమె ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల ప్రధానులతో చర్చించనున్నారు.

ఆస్ట్రేలియాకు, ఇండియాకు రాజకీయంగా వియత్నాం వంటి సమస్యలపై కొన్ని భిన్నాభిప్రాయాలున్నాయి. వియత్నాం యుద్ధంలో ఆస్ట్రేలియా అమెరికాతో సైనికంగా కూడా సహకరిస్తున్నది. అయినప్పటికి అది మనకు మిత్రదేశమే ఇండియాకలె అది కామన్వెల్తు రాజ్యం, ప్రజాస్వామిక రాజ్యం.

ఇంతేకాక, ఆస్ట్రేలియా మనకు ఆహార ధాన్యాల విషయంలో పెక్కుసార్లు ఉదారంగా సహాయం చేసింది. వాణిజ్య సంబంధాలు కూడా రెండు దేశాలమధ్య వున్నాయి. వీటిని మరింత విస్తృతం చేసుకునే విషయాన్ని కూడా ప్రధాని చర్చించబోతున్నారు. ముఖ్యంగా మన ఇంజనీరింగ్, పారిశ్రామిక వస్తువులను ఆస్ట్రేలియా దిగుమతి చేసుకొనడానికి గల అవకాశాలను ఆమె పరిశీలించనున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం రెండు దేశాలమధ్య వాణిజ్యం డబ్బు చెల్లింపుల విషయంలో ఆస్ట్రేలియాకే అనుకూలంగా వుంది. కనుక ఆస్ట్రేలియా కూడా ఇండియానుంచి ఎక్కువగా దిగుమతులు చేసుకోగలిగితే మన వాణిజ్య పరిస్థితి మెరుగుపడుతుంది.

ప్రపంచ రాజకీయాలు

వియత్నాం చర్చలు ఫలించగలవా?

ఎక్కడైనా, ఎప్పుడైనా సరే, మొదటిమెట్టు దీని అర్థం మనకు పరిగా తెలియలేదు. ఇప్పుడు దాని అర్థం మొదట మనం అనుకొన్నదికాదు అది కార జూదపు రాజకీయాలలో భావను కూడా మార్చుచేయడం దగ్గర నుంచి ఏదైనా వక్రమార్గమే కాగలదు కాబోలు!

వియత్నాం సమస్య వంటి దానిపై సంభాషణలకు పారిస్ అన్ని విధాల తగిన స్థలం. పారిస్ అటు చెన్నపురి గాని, బోయెట్ యూనియన్‌కు గాని అనుకూలమైన స్థలం కాదు పారిస్‌లో వియత్నామ్ సమస్యపై చర్చలు జరపడంవల్ల దిగోలికు దౌత్యస్థాయిలో విజయం కలగడం అమెరికా, బ్రిటన్‌లకు యిష్టం లేకపోయినప్పటికీ. పారిస్‌లో ఈ సంప్రతింపులు జరగడం జాలకైనా పూర్తిగా అయిష్టమని చెప్పలేము.

"ఇది అద్భుతమైన నగరం"మని పారిస్ చేరుకోగానే ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ క్వాన్ ట్రీ అన్నారు. వసంత ఋతువులో పారిస్ నగరం చాలా బాగా వుండేమాట నిజమే కాని, దాని అందచందాలను వర్ణించడం హరి మన్. క్వాన్ ట్రీ ఇక్కడికి రాలేదు అధునిక మానవ పరిస్థితి అయా చిక్కైన, అనాగరకమైన ఈ అధునికతి యుద్ధాన్ని ముగించడానికి దోహదంచేసే సంభాషణలపై ప్రాతమిక వస్తువు దానికి కండడం వీరి ముఖ్య కర్తవ్యం.

అయితే, ఇదంతా తేలికైన విషయం కాదు, ఎందుచేతనంటే, వియత్నాంలో జరుగుతున్న హత్యాకాండంవల్ల ప్రయోజనం పొందే శక్తులున్నాయి. అవి ఈ చర్చలను ఒక కొలికికి రాకుండ్వవు. ఆ లక్షితాలు అన్నదే కనపడుతున్నాయి కూడా. గడిచిన ఇరవైఐదు రోజులు మధ్యలో సాగిన ఉదాహరణలు కూడా అనకిం వున్నాయి.

ఇందుకు మొదటి ఉదాహరణగా పరిశీలకులు గడిచిన మధ్యలో జరిగిన వాషింగ్టన్ జాపి చర్చలను పేర్కొంటున్నారు. ముఖ్యంగా జాన్సన్ మకాం చేస్తున్న రాష్ట్రపతి హోటలు అంటే ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గానికి అంత ఇష్టం వున్నట్టు కనిపించదు. పారిస్‌నగరానికి దక్షిణంవుండే ఎడైనా స్థలములో బసకాంచిస్తే, కాస్త ప్రశాంతంగా వుండవచ్చునని ప్రజలకన్న అంతకంటే తమపైనే వుండకపోవచ్చునని వియత్నాం భావిస్తున్నారు.

ఈ సంభాషణలు రాజకీయ నాగవలసిన కొన్ని సూచనలు అప్పుడే కనిపించాయి. పారిస్‌లో విదేశీ రాయబార కార్యాలయం ప్రతినిధి ఎలహోధాయ, సవలైనా దౌత్యసిద్ధ ప్రతినిధి పీకింగ్ వెళ్ళారు. మరి, వీరు పీకింగ్ వెళ్ళడానికి, ఈ చర్చలకు ప్రత్యేక సంబంధంవున్నదో లేదో తెలియదు. లేక పారిస్‌లో కూడా చైనీస్ పక్షాన వ్యూహాత్మక విషయం రావచ్చునన్న పదింతలు సవరణవున్నదని కాంటో ఆ సందర్భంలో వీరు పీకింగ్ వెళ్ళారేమో తెలియదు. లేదా ఇప్పుడు పారిస్‌లో జరుగుతున్న ప్రదర్శనలు, కల్లోలాలు వేరుక మావో అనుయాయులు చెయ్యి పుచ్చుకుని అనుమానించడుతున్నందున అసలు అవందర్భంలోనే వీరు పీకింగ్ వెళ్ళారేమో కూడా తెలియదు వీరు అక్కడకు వెళ్ళడం వలితంగా పీకింగ్‌నుంచి ఉత్తరవియత్నాం ప్రతినిధి వర్గానికి బదులుగా కొన్ని "అరవయి" విడిపించవచ్చు గడ జెనీవాలో వియత్నాం సమస్యపై చర్చలు జరిగినప్పుడు కూడా వాషింగ్టన్‌లోని డిలెస్ నుంచి ప్రెంచి ప్రతినిధి వర్గానికి బదులుంచుకు వచ్చేవి. వియత్నాంపై వారు ఒప్పందం కుదుర్చుకొనగలరాదని డిల్లెస్ తాత్పర్యం

అయితే, కేవలం గతాన్నుబట్టి విరాళాలాడాన్ని వ్యక్తంచేయడం పరికరకోవచ్చు. కాని, కనిపిస్తున్న సూచనలు మాత్రం అంతటాగా లేవు. మరి,



పీకింగ్ రాయబార కార్యాలయం ప్రతినిధివర్గం సవలైనా దౌత్య సంస్థ ప్రతినిధి ఆకస్మికంగా స్వదేశం వెళ్ళడాన్ని కూడా పరిశీలకులతో నే వ్యాఖ్యానించవచ్చు. ఈ సంభాషణలను గురించి చైనీస్ ప్రజలకు బహిరంగపరచవలసిన అవసరం ఉన్నదని ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గాన్ని బెదరిస్తూ కొన్ని "అరవయి" విడిపించవచ్చు గడ జెనీవాలో వియత్నాం సమస్యపై చర్చలు జరిగినప్పుడు కూడా వాషింగ్టన్‌లోని డిలెస్ నుంచి ప్రెంచి ప్రతినిధి వర్గానికి బదులుంచుకు వచ్చేవి. వియత్నాంపై వారు ఒప్పందం కుదుర్చుకొనగలరాదని డిల్లెస్ తాత్పర్యం

అయితే, కేవలం గతాన్నుబట్టి విరాళాలాడాన్ని వ్యక్తంచేయడం పరికరకోవచ్చు. కాని, కనిపిస్తున్న సూచనలు మాత్రం అంతటాగా లేవు. మరి, దారి తీయవచ్చునని భావించడానికి కూడా కొన్ని కారణాలు లేకపోలేదు ఈ యుద్ధాన్ని కొనసాగించడంవల్ల ఏ పక్షానికి లాభంలేదు పైగా, ఇక దాన్ని కొనసాగించడం సాధ్యంకూడా కాదు. ముఖ్యంగా ఈ సమయాన్ని అమెరికా బాగా గుర్తించింది.

మరి, వియత్నాం పరిస్థితి ఏమిటి? అది తర్కలను పోలికించి, ఎంతోగా కమ్యూనిస్టు దేశాలన్నింటి సానుభూతిని మరింతగా పొందాలని ప్రయత్నిస్తున్నట్టు కానవస్తున్నది ఇది అమెరికాలో ఎన్నికల సంవత్సరం కాబట్టి ఎడ్వర్టులలో కొంతని పొందాలన్న ఎనక అమెరికాకు అంత సులభంగా లభించకూడదన్నది దాని వుద్దేశం. అంతేకాక అసలు ఈ సంప్రదింపులను కమ్యూనిస్టులు ప్రచార ప్రయోజనాలను పొందించడానికి ఉత్తరవియత్నాం ప్రారంభించింది. ప్రయోజనాలు దొలవరకు నెరవేరాయి. ఇది కొందరి అభిప్రాయం.

కాని, ఇంత చోద్యంగా ఎవరెవరు ఎలా మాట్లాడగలరో ఊహ్యం. జెనీవా ఒప్పందాన్ని భగ్నం చేయడం ఇక్కడ ముఖ్యంగా వుదాహరించి ఉత్తర వియత్నామ్ మాత్రమే కాదు, అలాగే ఈ సంప్రదింపులను ప్రారంభించింది హానోయే కాదేకాదు.

విశాలమైన, ఇప్పటి ఉద్రిక్తతలు హానోయ్ అంగీకరించకుండా వుండడానికి కూడా అవకాశం వుంది. విశాలమైన దాని మిత్రరాజ్యాలన్నింటికి అది ఈ ఉద్రిక్తతకు అంగీకరించడం అంత యిష్టంలేదు కూడా.

కాని, హానోయ్ అలాచేయలేదు. ఇందుకు కారణాన్ని తెలుసుకోవడం కష్టంకాదు. యుద్ధంలోంచి ఉత్తర వియత్నామును పక్కగా తీసి. మరొకటి యుద్ధం జరిగితే దాని ప్రజల మనోస్థైర్యం సడలకపోకపోతే. దాని అస్తిత్వమే ప్రమాదం కావచ్చు. ఈ భయంతోనే అది కాంతి ఉద్రిక్తతలను ఉదరగొడుతున్నది ఒక కథనంప్రకారం ఏమంటే, ఒక ప్రత్యేక ఉత్తర వియత్నామును ఉద్రిక్తతలపాలు చేయడం మనకార్యక్రమం కాదు లేదు. వాటిని ఎదుర్కొగలుగుండా పొడిగించడమే దాని అభిమతమని అంటున్నవారే ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు.

ఏ దివైనా ఒకటి మాత్రం నిజం. అప్పుడు ఫ్రెంచి కలోనియలిజానికి వ్యతిరేకంగానున్నట్టు అమెరికా దుర్నాతనాలకు వ్యతిరేకంగాను ఉత్తర వియత్నాం ఎక్కడ దక్షిణ వియత్నాంలో వియత్నాంగ్ తమ బలాన్ని, ప్రతిపాదన శక్తిని ప్రదర్శించగలిగారు. అంతేకాని. ఏదో తమషాకు యుద్ధం చేయడం వారి వుద్దేశం కాదు. తమ స్వాతంత్ర్యాన్ని వియత్నాం సమైక్యాన్ని నిలబెడ్డమే వారి లక్ష్యం. ఈ సందర్భంలో మొదటి తర్కమేమంటే ఎదేశ కొత్యానికి స్వతంత్ర వ్యవస్థకడం, దీనికి అంగీకరించడం ఉత్తర వియత్నాం ఉద్రిక్తతను సడలించడం, సహేతుక పరిష్కారానికి అంగీకరించడం అనుమానించవలసిన పనిలేదు.

తరుముకొస్తున్న విప్లవపు పిలుపులు

చైనాలో జరిగిన "సాంస్కృతిక విప్లవం" అనబడే దానిలో మావోసేటుంగ్, ఆయన అనుచరుల నేతృత్వంలో రెడ్‌గార్డ్ సహాయంతో అన్ని పార్టీ సంఘాలను, ప్రభుత్వ సంస్థలను రద్దుచేసినేశారు. కాని అది చైనాలో కందిరీగల పుట్టను కదలించింది. నానాటికి ఎక్కువమంది మావోసేటుంగ్ విధానాన్ని బహిరంగంగా వ్యతిరేకిస్తున్నారు. అంతేకాదు చైనా వినాశకరమైనదని వారు తెలుపుతున్నారు. అందుచేతనే మావో అనుచరులు పార్టీ కేంద్రాన్ను, మేధావులను హింసించడం తీవ్రంచేశారు. ఇటీవల చాలామందిని చంపనేశారు.

చైనా కంటను ఏకైక అధిపతి అవడానికి మావోకు ఈ "సాంస్కృతిక విప్లవం" సహాయపడలేదు, వాస్తవంలో అధికారం వైన్యం చేతుల్లోకి పోయింది, పైగా కొద్ది కాలులే "విప్లవ సంఘాల పై పెత్తనం చలాయిస్తున్నారు. దీనిమూలంగా ఆ కమిటీలు ప్రభుత్వ ప్రతినిధి సంస్థలుగా వుండడానికి బదులు కమాండర్ల కార్యాలయాలుగా తయారైనాయి.

"రెడ్‌గార్డులు" ఈ విప్లవ సంఘాల పైపెత్తనం వహిస్తాయిని మావో మొదట మొదట భావించాడు, కాని వారి చారిత్రక సమాజం వారి రాజకీయ పరిజ్ఞానాన్ని తెలియజేసింది, నాశనం చేయడానికి, భయోత్పాతాన్ని కలిగించడానికి "రెడ్ గార్డ్ దళాలు బాగానే పనికివచ్చాయి, కాని, వారు ఒక నిర్మాణాత్మకమైన శక్తిగా మాత్రం పని చేయలేకపోయారు. అర్థికాభివృద్ధికి సంబంధించిన కీలక సమస్య లన్నిటి సంబంధించి నైపుణ్యంకూడా "విప్లవ సంఘాల"కు సహాయపడలేకపోయింది.

తొలగించబడినవారి పునరాగమనం

ఇదమిత్థం అని తేలకపోయినా వారు ఇది వరలో పదవుల నుంచి తొలగించబడిన పార్టీ కార్యకర్తల పదవులకు వెళ్ళవలసి వచ్చింది. ఇదివరలో అవమానించబడి పదవులనుంచి తొలగించబడిన వారు తమ పదవులలోకి రావడాన్ని గురించి చైనా పత్రికలు విస్తృతమైన వార్తలను తరచు ప్రచురిస్తున్నాయి.

కొంచెం కాలం క్రిందటనే జెర్మన్ జపాన్" అనే పత్రిక, "హాంగ్ కీ" అనే పత్రిక పాన్ పూ-షెంగ్‌ను ఉద్దేశించి "మీరు సరిదిద్దుకోవలసినదిగా" వర్ణించాయి. 1967 ఎప్రిల్‌లో అతడిపీకింగ్ టౌన్‌లో "విప్లవ కమిటీ"కి అధ్యక్షుడయ్యాడు.

ఒకప్పుడు తన హోనాన్ రాష్ట్రంలో పార్టీ కమిటీకి ప్రథమ కార్యదర్శిగా వున్నాడు. 1966లో జరిగిన చైనా కమ్యూనిస్టుపార్టీ ఎనిమిదవ మహాసభలో అతడు పార్టీ కేంద్ర సంఘానికి ప్రత్యామ్నాయపడ్డుడుగా ఎన్నుకోబడ్డాడు. 1966లో అతడు అన్ని పదవులనుంచి తొలగించబడ్డాడు. హోనాన్ పార్టీ కమిటీ పత్రిక అయిన "రెంగ్‌హా" ఒక ప్రత్యేక సంచికలో పాన్ పూ-షెంగ్‌ను విమర్శిస్తూ అతడు "పర్యటకుల అంతరంగిని పోతోందనే సిద్ధాంతాన్ని కల్పించాడు అని, "పైర్మన్ మావో ప్రధానాలను అధ్యయనం చేయలేదు" అని ప్రధానంగా "మావో ఆలోచనా సూత్రాలు"లో పాన్ ప్రకటించబడింది.

1958 ఆగస్టులో పాన్ పూ-షెంగ్ "బ్యూరా ప్రదేశాన్ని వదులివేయకుండా పట్టుకున్నాడు" అని చదువబడింది దాదాపు 10 సంవత్సరాలు పాన్ పూ-షెంగ్ అధికారంలో వున్నాడు. ఇప్పుడు "కెమ్మని జపాన్" పత్రిక అకస్మాత్తుగా హాంగ్ కీ మాగ్నస్సంలోని "మహా తరగతి పర్ సాంస్కృతిక విప్లవంలో ప్రముఖ విప్లవ కార్యకర్త"గా అతని అభివర్ణించింది,

పాన్ పూ-షెంగ్ "వంకరటింకర విప్లవకారుడు" అని పిలవబడినట్టుగా మావో అనుచరులు నేడు నడిస్తున్నారు. సాంస్కృతిక విప్లవంలో అతనుచదివిన "పొగడ్తల"ను మాత్రమే అతనికి పత్రికలు వివరించడం జరిగింది, అంతేకాదు అతడు చదివిన "మహా తరగతి పేపరు" మరింత స్పష్టంగా కనబడేటట్టు చయిదింకోవడమే జరిగింది వారు చెప్పుతున్నారు. "జెమ్మన్ జపాన్", "హాంగ్ కీ" పత్రికల సంపాదకులు పాన్ పూ-షెంగ్ పూర్వపువైభవాన్ని మరిచిపోయారు అనే ఎవరూ [illegible] ఈ ఉదాహరణ మావో మరం విప్లవోద్యమం బలపడేలా చేసింది. మావోవాదం ఇప్పుడు ఏమైనా సరే ఉద్యమించగల విప్లవ యోధులు తమ, ఉపయోగ, వాయువులుగావున్నా అన్ని స్థాయిలలో పార్టీ కార్యకర్తలు తమకు తమకు సమ్మతం సంబంధం వున్నట్టు చిత్రించడానికి ప్రయత్నిస్తున్నారు. వాయుధ సైనికులు అమాయకులు "విప్లవ సంఘాల"లో పాన్ ఒకడ లి "విప్లవసంఘాల"లో వారు ఈ పద్ధతిని ప్రదర్శించవచ్చు వచ్చిందనే పరిస్థితిని దృష్టిలో పెట్టుకుంటే గ్రామీణ ప్రదేశాలలో ఇక్కడ ఎక్కువకాలం నిలబడదనేది స్పష్టమవుతుంది. ఇలవంతవు విశాలమైన దేశకాలం ఎలవవనేది అందరికీ తెలిసిన సత్యమే.

—ఏ. ఓల్కోవా

హైదరాబాదులో వైద్యుడు రంగనాయకులు మృతి

హైదరాబాదు మే 22— ప్రఖ్యాత వైద్యుడు శ్రీ కె. రంగనాయకులు మొన్న పొద్దుపోయాక ఇక్కడి హర్దీకరబాగలో తమ నివాస గృహంలో పరమపదించారు. ఆయన వయస్సు 60 సంవత్సరాలు

డాక్టర్ రంగనాయకులు ఉస్మానియా నుంచి 1937 లో హైదరాబాదు వచ్చి అనతి కాలంలోనే వైద్యవృత్తిలో ఉన్నత స్థితి సంపాదించారు. ఆయన ఉదార స్వభావి, మానవతా వృత్తికి ప్రఖ్యాతి గాంచారు.

డాక్టర్ రంగనాయకులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులుగా పని చేశారు.

ఈయన డిప్యూటీ స్పీకర్ శ్రీ కె. వి. నరసింహాచార్యుల బావమరిది.

ఈయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, అయిదుగురు కుమారులు వున్నారు.

తెలంగాణలో కూడా మద్యనిషేధం

ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి యోచన

హైదరాబాద్ మే 22— గాంధీజీ శత జయంత్యుత్సవ సందర్భంగా 1969 లో తెలంగాణాలోకూడా మద్యనిషేధ ప్రాంతంగా మార్చడానికి ఎదుర్కొంటున్న తర్వాత తీసుకోవలసినదిగా ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యనిర్వాహక సంఘం నిన్న ఇక్కడ సమావేశమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

సమావేశానికి శ్రీ ఉమ్మెత్తం శేషరావు అధ్యక్షత వహించారు.

మద్యనిషేధం అమలుచేసిన ఏప్రాంతానికైనా వాటిలో రెవెన్యూ నష్టంలో యూరైకాలం శేషం భరించగలదని ఆంధ్రప్రదేశ్ శ్రీ మూర్తి ఢిల్లీలో వార్డ్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రకటించినట్టు ఆ సమావేశం చేసిన తీర్మానంలో సూచించబడింది.

ఈ పరిస్థితులలో అధిగమించగల ఆర్థికమైన కష్టాలు దృష్ట్యా తెలంగాణలో కూడా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడం జేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సందిగ్ధంలో వుండరాదని ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

డాక్టరు అడపా రామకృష్ణారావు

హైదరాబాద్, మే 22 — అయిదు సంవత్సరాలపాటు కేంద్ర సాహిత్య అకాడమి వలెనే సంపు సభ్యులుగా తెలుగువిశ్వవిద్యాలయ ఇంగ్లీసుశాఖకు చెందిన డాక్టరు అడపా రామకృష్ణారావు ఎన్నికైనారు.

డాక్టరు రామకృష్ణారావు భారతీయ జ్ఞానపీఠం కలకత్తాకు భాషా సలహా సంఘం సభ్యులుగాను, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యులు గానున్నారు.

రాష్ట్ర కళాశాలల పరిశీలక శీలక తరగతుల గౌరవాధ్యక్షత్వం వహించవలసిందిగా మిన్న అయినను ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీ ఆహ్వానించింది.

హైదరాబాద్ మలక్‌పేట ప్రాంతులో నీటి కొరత

నాల్గు రోజులనుంచి సరిపడా లేని స్థితి

హైదరాబాద్, మే 22 — హైదరాబాదులో మన్సూరులపేటలో గత నాలుగు రోజులనుంచి నీటి సరఫరా నిలిపివేసినట్లు వాటర్ వర్క్స్ మలక్‌పేట ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతున్నట్లు నేడు తెలిసింది.

పాత మలక్‌పేటలో ఉదయం అరగంటలోపు ఎక్కువగంటలకే నీరు వస్తున్నట్టు మన్సూరులపేటలో 17వేలమంది నీటి సరఫరా ఆపివేసినట్టు తెలుస్తున్నది. చాలా దూరంనుంచి ఉత్కృష్టాలకు కొనవలసిన నీటిని తెచ్చుకుంటున్నారు.

చాలాకాలంనుంచి మలాన బజారులో నీటికొరత వుంటూనేవున్నది.

కీలకమైన పదవులు పరిపాలన సంస్థాయతి అధ్యక్షులు, ఇద్దరు సభ్యులు పదవులలో హైస్కూల్ స్థాపనకు విరివిధిక సహాయ దిశకు కేంద్ర సెక్రటేరియట్ మెయిన్‌గేట్ వద్ద వారు సమకూర్చిన తీసివేయండి వార్త.

ఫ్రాన్సు పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

యంలో విన్న సమ్మెలు ప్రభుత్వ పక్షాలకు కూడా వ్యాపించాయి.

పార్కింగ్ వేళలకు జరిమానాలను పరిచి ఉద్యోగులు సుదూరమైన పిల్లలతో చెరగా. విద్యామంత్రిత్వశాఖలో ఉద్యోగులు. అదాయంపన్ను శాఖ సిబ్బంది కూడా ప్రజాస్వామ్యంలో ఏవేశించారు

మంత్రివర్గంలో తీవ్రమైన మార్పులు రాగలవా?

రాజకీయరంగంలో ప్రెసిడెంటు డిగాల్ ఐదుగురు ఎన్నికలతో ఉపమంత్రివర్గంలో తీవ్రమైన మార్పులు చేసే విషయమై అలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

గాలిస్టు ప్రతిపక్షాన్ని కూల్చడానికి, దాని ఎత్తుకు మిక్కిలి ప్రభుత్వాన్ని నెలకొల్పాలని నిన్న రాత్రి కమ్యూనిస్టుపార్టీ పక్షపాతి చేసింది.

ఫ్రాన్సుకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సంస్థలలో ఒకటైన పోలీసు లాడరి కూడా సమ్మెలవల్ల దెబ్బతిన్నది. ఎటు జరిగినప్పటికీ అది వాయిదా వేసుకోవలసి వచ్చింది.

పారిస్‌లో పారిశుద్ధ్యపు సిబ్బంది సమ్మెను కొనసాగిస్తున్న ఫలితంగా ఎంబ్రిరి మార్కెట్లు మాత్రమే ఆరోగ్యానికి దెబ్బతగిలింపు పరిస్థితి ఏర్పడింది. ప్రధానమైన అన్ని ఆహారాలు పదుగురు నిరసనలు ఎలిపోవడంతో ఫ్రాన్సుకు తిక్కిన ఎంబడానికి మధ్య ఎంబంధాలు పూర్తిగా ఎద్దన్నమైనాయి.

"సినిమా మరాయ"

పెత్తందారు



విచ్ఛిన్నకర శక్తుల నిర్మూలనకు యువకుల తీవ్ర కృషి : శ్రీ చవాన్ ఉద్బోధ

బొంబాయి, మే 21— దేశంలోని అభ్యుదయ శక్తులను నాశనం చేసే కృషిలో వున్న శక్తులను వ్యతిరేకంగా పోరాటం సాగించాలని కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు కాంగ్రెస్ యువకులను ఉద్బోధించారు.

కృష్ణగిరి ఉప ఎన్నికల కాంగ్రెసు విజయం

41 వేల పైగా మెజారిటితో శ్రీమతి చౌదరి ఎన్నిక

కృష్ణగిరి, మే 21— కృష్ణగిరి పార్లమెంటు నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి మతి ఇలాచాల్ చౌదరి ఎన్నికైనట్లు నేడు ప్రకటించారు.

ఐక్యసంఘటనకు బలపరచిన ఇండిపెండెంటు అభ్యర్థి కంటె అమెకు 41 వేల ఓట్లకు పైగా కంటె వచ్చినవి.

శ్రీమతి ఇలాచాల్ చౌదరికి 1,56,[illegible] ఓట్లు వచ్చగా నాలుగు వేల ఓటులు చెల్లకుండా పోయినవి. ఇండిపెండెంటు అభ్యర్థి కంటె రెండు అభ్యర్థి కంటె కేవలం ఎన్నికలకు తొలి ఇండిపెండెంటు సంఘానికి చైర్మెన్ గా వున్నారు.

మరి ఒక ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ విశేకానంద విద్యార్థికి ఎదిరించి అయిదువందల ఓట్లు వచ్చినవి.

పోలైన ఓట్లు వివరాలు.

మొత్తం ఓట్లు 4,00,542

పోలైన ఓట్లు 2,51,686

శ్రీమతి ఇలాచాల్ చౌదరి (కాంగ్రెసు) 1,56,361

శ్రీ కాంత శేఖర్ వన్నార్ (ఇండిపెండెంట్ సంఘము) బలపరచిన అభ్యర్థి 1,02,[illegible]

శ్రీ విశేకానంద విద్యార్థి (ఇండిపెండెంట్) 15,380

చెల్లని ఓటు 9,480

ఇందిరాగాంధి ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

విదేశాలతో వర్తకం పెరిగితే పన్నులు పెంచవలసి వస్తుందని అందోళనగా వుందని, అయితే యుద్ధానంతరం పరిస్థితి మారగలదని ఇందిరా అభిప్రాయపడినట్లు అమె అన్నారు.

అగ్నిమాపకులు అభివృద్ధి చెందిన ప్రాంతాలను, అయితే, "పల్లెటూళ్లు" అభివృద్ధి పథంలో కలిపిన అమె అన్నారు.

ఆస్ట్రేలియా ప్రధాని ప్రసంగం

ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ గారిన తన స్వాగత ప్రసంగంలో ఇలా తెలియజేశారు.

"భారత ప్రధాని ఆస్ట్రేలియా సందర్శించడం ఇదే మొదటిసారి. వచ్చే జనవరి 15వ తేదీనాటికి ఇండియా స్వాతంత్ర్యం పొందనుంది 21 సంవత్సరాలు అవుతుంది.

"దక్షిణ స్వాతంత్ర్య భారతంలో మీరు, మీ కుటుంబం మరిచిపోలేని త్యాగాలు చేశారు"

ఒక దేశ అధ్యక్షుడు సర్వసాధారణమైన పేర్కొన్నారు. ఇందు రాజకీయ స్వేచ్ఛను రాష్ట్రపతి చేయవలసిన అవసరం తప్పదు శ్రీ గారిన అన్నారు.

